## రాజనీతి శాస్త్ర విభాగంలో అతిథి అధ్యాపక పోస్టు భర్తీ కి
# 20వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ

**నర్సంపేట/ఫిబ్రవరి 18 (జర్నలిస్ట్ వార్త):**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), నర్సంపేటలో 202526 విద్యా సంవత్సరానికి అతిథి అధ్యాపక పోస్టును భర్తీ చేయనున్నారు. రాజనీతి శాస్త్ర విభాగంలో ఖాళీగా ఉన్న ఒక పోస్టుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ తెలిపారు.సంబంధిత విభాగంలో పీజీ పూర్తి చేసి, ఓసీ మరియు బీసీ అభ్యర్థులు కనీసం 55 శాతం మార్కులు, ఎస్సీ మరియు ఎస్టీ అభ్యర్థులు కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. పిహెచ్‌డీ, నెట్, సెట్, స్లెట్ అర్హతలు కలిగి ఉండి బోధన అనుభవం ఉన్న వారికి ఎంపికలో ప్రాధాన్యత ఇవ్వబడుతుందని వెల్లడించారు.అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు తమ జీవన వివరణ పత్రం మరియు విద్యార్హతల ధ్రువపత్రాల ప్రతులతో కలిసి ఈ నెల 20వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు కళాశాల కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.మరిన్ని వివరాలకు కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.




## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ




**భీమదేవరపల్లి/ఫిబ్రవరి 18 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన అరేపల్లి రాజయ్య, చిట్టి తిరుపతి రెడ్డి కుటుంబ సభ్యులను బుధవారం హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. గ్రామంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ చైర్మన్‌ను కలిసిన జక్కంపూడి కిషోర్




**కల్లూరు/ఫిబ్రవరి 18 (జర్నలిస్ట్ వార్త):**
కల్లూరు మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ను జక్కంపూడి కిషోర్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్‌ను సాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు.కల్లూరు మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సామినేని రామప్పరావు, జక్కంపూడి రమేష్, నాగులు మేర తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మోహన్ నాయక్ మాట్లాడుతూ, “7వ వార్డు గెలుపు కోసం రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసిన జక్కంపూడి కిషోర్ కృషి మరువలేనిది. ఆయనలాంటి నిబద్ధత గల నాయకులు ఉండటం పార్టీకి బలమని” పేర్కొన్నారు. చేతిలో చెయ్యేసి కిషోర్‌ను అభినందిస్తూ, ఆయన శ్రమకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది

## సీనియర్ ఫోటోగ్రాఫర్ ను సన్మానించిన ఎస్ఐ లు

**స్టేషన్ ఘన్ పూర్/ఫిబ్రవరి 18 (జర్నలిస్ట్ వార్త) :**
స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా విధులు నిర్వహించిన సీనియర్ ఫోటోగ్రాఫర్, మాజీ రిపోర్టర్, స్పందన ఆర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మొగుదుంపు రం కిషోర్ ను ఎస్సైలు బొల్లం వినయ్ కుమార్, రమేష్,రాజేష్, మనీషా ఘనంగా సన్మానించారు.ఎన్నికల సందర్భంగా బాధ్యత యుతంగా విధు లు నిర్వహించిన కిషోర్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ 30 సంవత్సరాల ఫోటోగ్రఫీ సర్వీ సులో నన్ను గుర్తించి నన్ను ప్రత్యేకించి సన్మానిం చిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు




## రోళ్ళకల్‌లో ప్రహర్షిత వోణి వేడుకలు



**పర్వతగిరి/ఫిబ్రవరి 18 (జర్నలిస్ట్ వార్త);**
మండల కేంద్రంలోని రోళ్ళకల్ గ్రామంలో బుధవారం గోగుల బాబు - లావణ్య దంపతుల కుమార్తె ప్రహర్షిత వోణి వేడుక కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి బాబు పదవ తరగతి స్నేహితులు భారీగా హాజరై సందడి చేశారు.తమ చిన్ననాటి మిత్రుడి ఇంట జరిగిన శుభకార్యంలో ప్రమోద్, రాజు, శ్రీకాంత్, రాజేందర్, రవీందర్, రవి వర్మ, రంజిత్, రవి, జయరాజ్, బిక్షపతి, సారంగపాణి, సంపత్, ఖాదర్, శంకర్, లాల్ సింగ్, ప్రభాకర్ తదితరులు పాల్గొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ప్రహర్షితను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. స్నేహితుల కలయికతో అక్కడ సందడి నెలకొంది.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

## ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేత

**సత్తుపల్లి/ఫిబ్రవరి 18 (జర్నలిస్ట్ వార్త):**
సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి కాలనీలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.తల్లాడ మండలానికి చెందిన 95 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 95,11,020 విలువైన చెక్కులను అందజేశారు. అలాగే తల్లాడ మండలానికి చెందిన మరో 61 మంది లబ్ధిదారులకు రూ. 16,26,000 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ చెక్కులను డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద



కుటుంబాల ఆర్థిక భారం తగ్గించడంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో నీరజా చౌదరి, తల్లాడ తహసీల్దార్, కల్లూరు తహసీల్దార్, ప్రభుత్వ అధికారులు, వైరా వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ దుండేటి వీరరెడ్డి, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, కోడూరు రాము, కల్లూరు మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు, తల్లాడ మరియు కల్లూరు మండలాల కాంగ్రెస్ నాయకులు, మహిళా, యువ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి చదివేలా బోధన ప్రక్రియలు నిర్వహించాలి

### అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ సూచనలు

**ఖమ్మం/ఫిబ్రవరి 18 జర్నలిస్ట్ వార్త):**
ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాల మండల విద్యాశాఖ అధికారులు, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులతో అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్య జైని అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదివేలా ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతతో బోధనఅభ్యసన ప్రక్రియలను సమర్థంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల నేర్చుకునే స్థాయిని నిరంతరం అంచనా వేసి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.అదేవిధంగా పాఠశాలల్లో



అమలవుతున్న “ఎవ్రీ చైల్డ్ రీడ్స్” కార్యక్రమ ప్రగతిని సమీక్షించారు. ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్), ఎఫ్ఎల్ఎన్ శాంపిల్ స్టడీ, ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీకి సంబంధించిన అంశాలపై పలు కీలక సూచనలు చేశారు. ప్రాథమిక స్థాయిలోనే చదవడం, లెక్కించడం పట్ల బలమైన పునాది ఏర్పడేలా కృషి



చేయాలని అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి, ఏడు మండలాల విద్యాశాఖ అధికారులు, ఆయా మండలాలకు చెందిన ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంతర్గత మార్కుల రికార్డుల పరిశీలన

### పదో తరగతి తుది ఫలితాల గణనకు కీలకం

**సత్తుపల్లి/ఫిబ్రవరి 18 (జర్నలిస్ట్ వార్త):**
పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి మొత్తం 100 మార్కుల్లో 80 మార్కులకు ప్రశ్నాపత్రం నిర్వహించబడుతుంది. మిగిలిన 20 మార్కులు అంతర్గత పరీక్షలు (ఇంటర్నల్ మార్క్స్) ద్వారా కేటాయించబడతాయి. విద్యార్థుల రికార్డులు, ఫార్మేటివ్ అసెస్‌మెంట్ (ఎఫ్ఏ) పరీక్షలు, నోట్స్ మరియు తరగతి ప్రదర్శన ఆధారంగా ఈ మార్కులు నిర్ణయించబడతాయి.సత్తుపల్లి మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు కలిపి మొత్తం 26 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. పదో తరగతి అంతర్గత మార్కుల పరిశీలన కోసం ఈ నెల 16 నుంచి 18 వరకు ఐదు




బృందాలు ఏర్పాటుచేసి ఆయా పాఠశాలలను సందర్శిస్తున్నాయి. సీనియర్ ప్రధానోపాధ్యాయులు టీమ్ లీడర్లుగా వ్యవహరిస్తూ రికార్డులను సమగ్రంగా తనిఖీ చేస్తున్నారు.సత్తుపల్లి పాత సెంటర్ ప్రధానోపాధ్యాయురాలు శైల కుమారి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు, గంగారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయరాజు, ఎన్టీఆర్ నగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్మోహన్ రెడ్డి, కిష్టారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంబాబు ఆధ్వర్యంలో బృందాలు పాఠశాలల రికార్డులను పరిశీలిస్తున్నాయి.విద్యార్థుల ప్రతిభను సమగ్రంగా అంచనా వేసేందుకు పదో తరగతిలో అంతర్గత మార్కులు ఎంతో ఉపయోగపడతాయని సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు తెలిపారు. తుది ఫలితాల గణనలో ఈ మార్కులు కీలక పాత్ర పోషిస్తాయని, ఉత్తీర్ణత నిర్ణయించడంలో ఇవి దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.పరిశీలన ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా కొనసాగుతోందని విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.

## బీసీ, ఎస్సీ హాస్టళ్లను సందర్శించిన సర్పంచ్ మాచర్ల కుమారస్వామి

**భీమదేవరపల్లి/ఫిబ్రవరి 18 (జర్నలిస్ట్ వార్త):**
భీమదేవరపల్లి లోని బీసీ, ఎస్సీ విద్యార్థి హాస్టళ్లను బుధవారం గ్రామ సర్పంచ్ మాచర్ల కుమారస్వామి సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టళ్లలోని విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు సక్రమంగా అందుతున్నాయా అనే విషయాన్ని తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసి వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ‘ఆల్ ఇన్ వన్’ పుస్తకాలను అందజేసి, పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రతిరోజూ ఉదయం గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తక పఠనం



అలవాటు చేసుకోవాలని, క్రమశిక్షణతో చదువుకుంటే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శనిగరం



ఐలయ్య, బీసీ హాస్టల్ వార్డెన్ వీరన్న నాయక్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ సంపత్, బొల్లంపల్లి శ్యామ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాళ్లలో బ్లాకులు- ‘లెగ్ ఎటాక్’కు హెచ్చరిక!

### కోతలు లేకుండా ఎండోవాస్కులర్ టెక్నిక్‌తో ఆధునిక చికిత్స యశోద వైద్యుల వెల్లడి

**ఖమ్మం/ఫిబ్రవరి 18 (జర్నలిస్టు వార్త):**
హార్ట్ అటాక్‌లాగే కాళ్లకు కూడా ‘లెగ్ ఎటాక్’ వచ్చే ప్రమాదం ఉందని, పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పిఏడి)ను నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని వైద్యులు హెచ్చరించారు. అయితే అత్యాధునిక ఎండోవాస్కులర్ టెక్నిక్ ద్వారా కోతలు లేకుండా, తక్కువ సమయంలోనే చికిత్స అందుబాటులో ఉందని యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ వైద్యులు వెల్లడించారు.
ఖమ్మం యశోద హాస్పిటల్‌లో నిర్వహించిన అవగాహన సమావేశంలో కన్సల్టెంట్ వాస్కులర్ & ఎండోవాస్కులర్ సర్జన్, ఫుట్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీకాంత్ రాజు మాట్లాడుతూ హైటెక్ సిటీలో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో పిఏడి రోగులకు అత్యాధునిక సదుపాయాలు అందిస్తున్నామని తెలిపారు. నిడిల్ పంక్చర్ ద్వారా వైర్లు ప్రవేశపెట్టి బ్లాక్ అయిన రక్తనాళాలను సరిచేసే ఈ విధానంలో ఎక్కడా కోతలు ఉండవని, మత్తుమందు అవసరం లేకుండానే రోగి స్పృహలో ఉండగానే చికిత్స పూర్తవుతుందని చెప్పారు. చికిత్స అనంతరం రోగులు త్వరగా కోలుకుని సాధారణ జీవితం




కొనసాగించవచ్చన్నారు.

**షుగర్ రోగుల్లో అధిక ప్రమాదం**

ప్రతి ముగ్గురిలో ఒకరికి డయాబెటిస్ ఉండటం ఆందోళనకరమని, షుగర్ ఉన్న వంద మందిలో సుమారు 30 మందికి పిఏడి సమస్య వచ్చే అవకాశముందని తెలిపారు. ఈ వ్యాధి ఎక్కువగా తంబాకు, సిగరెట్లు, మద్యపానం అలవాట్లు ఉన్నవారిలో, ఊబకాయం ఉన్నవారిలో ఎక్కువగా కనిపిస్తుందని చెప్పారు.

**మూడు హెచ్చరికల లక్షణాలు**

నడిచేటప్పుడు పిక్కలు పట్టుకుని భరించరాని నొప్పి రావడం
పాదాల్లో తీవ్రమైన నొప్పితో నిద్ర పట్టకపోవడం
కాళ్లలో మానని గాయాలు, నల్లబడటం, కుళ్ళిపోవడం, దుర్వాసన రావడం
ఈ లక్షణాలు కనిపించిన వెంటనే వాస్కులర్ సర్జన్‌ను సంప్రదించాలని సూచించారు. డాప్లర్ టెస్ట్, సీటీ యాంజియోగ్రామ్ ద్వారా వ్యాధి తీవ్రతను నిర్ధారించవచ్చన్నారు.

**నిర్లక్ష్యం చేస్తే అవయవాలు కోల్పోయే ప్రమాదం**

పిఏడి సమస్యను పట్టించుకోకపోతే కాళ్లు లేదా వేళ్లు తొలగించాల్సిన పరిస్థితి రావచ్చని హెచ్చరించారు. హార్ట్‌లో స్టెంట్ లేదా బైపాస్ చేసే విధంగానే కాళ్లలో బ్లాక్ అయిన రక్తనాళాలకు కూడా స్టెంట్ లేదా బైపాస్ సర్జరీ చేస్తామని తెలిపారు. సరైన సమయంలో చికిత్స తీసుకుంటే ప్రాణాలతో పాటు కాళ్లు, వేళ్లు కాపాడుకోవచ్చన్నారు.ప్రస్తుతం హైటెక్ సిటీలో ప్రతి నెల 100150 మంది పేషెంట్లకు విజయవంతంగా చికిత్స అందిస్తున్నామని వెల్లడించారు.ఈ సమావేశంలో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ మార్కెటింగ్ మేనేజర్ డి. బాలరాజు, టీం లీడర్ కే. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

